తెలుగు దినపత్రిక

# డైలీ రిపోర్ట్

DAILY REPORT

సంపుటి: 1 సంచిక: 77 పేజీలు: 4 ఎడిటర్ : బక్క రవీందర్ ప్రచురణ: హైదరాబాద్ మంగళవారం 22-10-2024 వెల: 5/రూ -









# సహించేది లేదు..

## చట్టాన్ని చేతిలోకి తీసుకునేవారిపై కఠిన చర్యలు..

## భావోద్వేగాలు రెచ్చగొట్టాలని కొందరి ప్రయత్నం

**శాంతిభద్రతలు ఉంటేనే పెట్టుబడులు వస్తాయి.. ఈ విషయంలో రాజీ లేని కృషి చేస్తున్న పోలీసులు**

**అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటాం.. విధినిర్వహణలో మృతిచెందే కానిస్టేబుల్..**

**కుటుంబానికి కోటి పరిహారం, ఐపీఎస్‌కు 2కోట్లు**

**పోలీస్ అమరవీరుల సంస్మరణదినోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ వ్యాఖ్యలు**

**మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఏర్పాటుకు ఉత్తర్వులు.. శంకుస్థాపన చేసిన సీఎం**

హైదరాబాద్, అక్టోబరు 21 : నేరాలకు పాల్పడే వారిని తామే శిక్షించాలని కొందరు ప్రయత్నిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అది సరైంది కాదని, అందుకోసం పోలీస్ వ్యవస్థ ఉందని చెప్పారు. చట్టాన్ని చేతిలోకి తీసుకునే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు. కొందరు భావోద్వేగంతో, ఉన్మాదంతో మందిరాలపై, మసీదులపై దాడి చేసి.. రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముత్యాలమ్మ గుడిలో జరిగిన ఘటనపై పోలీసులు వెంటనే స్పందించి బాధ్యులను అరెస్ట్ చేశారని గుర్తు చేశారు. తప్పిదాలకు పాల్పడే వారిని ఏ మాత్రం ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. సోమవారం గోషామహల్ పోలీస్ స్టేడియంలో జరిగిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలకు సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయారు. పోలీస్ అమర వీరుల స్తూపానికి నివాళు లర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలో 140 కోట్ల మంది ప్రజలు గుండెలపై చేయి వేసుకొని ప్రశాంతంగా నిద్ర పోతున్నారంటే దానికి కారణం పోలీసులేనన్నారు. ఏ రాష్ట్రమైనా అభివృద్ధి పథంలో ముందుకెళ్లాలంటే శాంతిభద్రతలు అత్యంత కీలకమని, శాంతిభద్రతలు లేకపోతే పెట్టుబడులు రావని అన్నారు. తెలంగాణ పోలీసులు శాంతిభద్రతల విషయంలో రాజీ పడటం లేదని అభినందించారు. కేఎస్ వ్యాస్, పరదేశి



నాయుడు, ఉమేషచంద్ర, కృష్ణప్రసాద్ వంటి వందలాది మంది పోలీసు అధికారులు అమరులై శాంతిభద్రతలను కాపాడటంలో స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు.

(మిగతా 2వ పేజీలో)



# ‘దీపం’తో దీపావళి!

## 31 నుంచే ఉచిత గ్యాస్ సిలిండర్లు.. 24 నుంచి బుకింగ్‌కు ఏర్పాట్లు

**‘సూపర్ 6’ హామీల అమలుకు శ్రీకారం.. అర్హులందరికీ పథకం అందేలా చర్యలు**

**ప్రతి నాలుగు నెలలకు ఒకటి.. డెలివరీ తీసుకున్న రెండు రోజుల్లో**

**ఖాతాల్లో సిలిండర్ సబ్సిడీ మొత్తం జమ.. పథకం అమలుకు ఏటా 2,684 కోట్లు**

**అధికారులు, కంపెనీలతో సీఎం సమీక్ష.. మహిళా సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం : చంద్రబాబు**

అమరావతి, అక్టోబరు 21 : ‘సూపర్ సిక్స్’లో తొలి హామీ అమలుకు ముహూర్తం కుదిరింది. దీపావళి కానుకగా పేదల వంటిళ్లలో ‘దీపం’ వెలిగించాలని ప్రభుత్వం నిర్ణయించుకుంది. అర్హులైన వారికి ఏటా మూడు వంట గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇచ్చే పథకాన్ని దీపావళి నుంచి ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇదివరకే ప్రకటించారు. ఈ పథకం అమలు, విధివిధానాలపై సోమవారం సచివాలయంలో పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్, ఆ శాఖ ఉన్నతాధికారులు, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం, హిందూస్థాన్ పెట్రోలియం ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించారు. ఉచిత గ్యాస్ సిలిండర్లను ఈనెల 24 నుంచే బుకింగ్ చేసుకునేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈనెల 31న దీపావళి పండుగ రోజున లబ్ధిదారులకు పంపిణీ ప్రారంభిస్తామన్నారు. గ్యాస్ సిలిండర్

(మిగతా 2వ పేజీలో)



# గ్రూప్-1 వాయిదాకు సుప్రీం నిరాకరణ..

**పరీక్షల వాయిదా, జీవో 29 రద్దు పిటిషన్‌పై జోక్యం చేసుకోం**

**అభ్యర్థులు పరీక్షా కేంద్రాల వద్ద ఉండగా స్టే ఇవ్వలేం**

**పిటిషనర్లకు తేల్చిచెప్పిన సర్వోన్నత న్యాయస్థానం**

**ఫలితాలకు ముందే విచారణ పూర్తికి హైకోర్టుకు ఆదేశం**

న్యూఢిల్లీ, అక్టోబరు 21 : తెలంగాణలో గ్రూప్-1 పరీక్షల వాయిదా, జీవో రద్దుపిటిషన్‌పై జోక్యం చేసుకోలేమని, మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. ఫలితాల వెల్లడికి ముందే విచారణను ముగించాలని తెలంగాణ హైకోర్టును ఆదేశించింది. తమ తుది తీర్పునకు లోబడే నియామకాలు జరపాల్సి ఉంటుందంటూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల్లో స్పష్టంగా వెల్లడించిన విషయాన్ని సుప్రీం ధర్మాసనం గుర్తుచేసింది. తెలంగాణలో గ్రూప్-1 పరీక్షలను వాయిదా వేయాలని, జీవో 29ని రద్దు చేయాలని కోరుతూ పోగుల రాంబాబు అనే అభ్యర్థి గత శుక్రవారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పరీక్షల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించట్లేదని, ప్రభుత్వం తెచ్చిన జీవో వల్ల తాము నష్టపోతున్నామని తన పిటిషన్‌లో పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంతోపాటు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఇందులో ప్రతివాదులుగా చేర్చారు. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం సోమవారం ఈ పిటిషన్‌ను విచారించింది. ఇప్పటికే అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారని, ఇలాంటి సమయంలో స్టే ఎలా ఇస్తామని ప్రశ్నించింది. ఇప్పుడు స్టే ఇవ్వడం

(మిగతా 2వ పేజీలో)

# పల్లెలకివ్వకుండా ప్యాలెస్‌కు 500 కోట్లా?

**అవి మంచినీటికి కేటాయిస్తే బావుండేది..**

**జగన్ సర్కారుపై డిప్యూటీ సీఎం ఫైర్**

**డయేరియా ప్రబలిన గుర్లలో పర్యటన..**

**మృతుల కుటుంబాలకు భరోసా..**

**సొంతంగా రూ.లక్ష సాయం ప్రకటన**

**కలుషిత నీటితో పది మంది చనిపోవడం బాధాకరం**

**గత ఐదేళ్లలో ఆర్థిక సంఘం, పంచాయతీల డబ్బు దారిమళ్లించారు**

**పారిశుధ్యంపై నిర్లక్ష్యం చేశారు..**

**ఆ ప్రభుత్వంపై నెట్టేసి బాధ్యత నుంచి తప్పించుకోం**

**సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టిపెట్టారు..**

**నివేదిక రాగానే ఎక్స్‌గ్రేషియాపై నిర్ణయం: పవన్**

**రుషికొండ ప్యాలెస్‌ను సందర్శించిన డిప్యూటీ సీఎం**





## తప్పుడు ప్రకటనలతో

# సీఎం స్థాయి తగ్గించకు

**బిడ్డ పుట్టక ముందే కుల్ల కుట్టినట్లు రేవంత్ మాటలు**

**పునరుజ్జీవం పేరుతో ప్రజాధనం లూటీ: హరీశ్‌రావు**



# డైట్, కాస్మెటిక్ చార్జీలు 40% పెంపు?

**ఉన్నతాధికారుల కమిటీ సిఫారసు.. డిప్యూటీ సీఎం భట్టికి నివేదిక అందజేత**

**26న క్యాబినెట్ భేటీలో నిర్ణయం?.. 16 ఏళ్ల తర్వాత కాస్మెటిక్ చార్జీల పెంపు**

**రాష్ట్ర వ్యాప్తంగా గురుకులాలు, హాస్టల్ విద్యార్థులకు వర్తింపు**



# రాష్ట్రంలో ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పన

**దేశంలోనే తొలిసారిగా స్కిల్ డెవలప్‌మెంట్ ప్రణాళిక**

**కేంద్రమంత్రితో మంత్రి లోకేశ్ భేటీ**

**హడ్కో అధికారులతో మంత్రి నారాయణ చర్చలు**

న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు స్కిల్ డెవలప్మెంట్ ప్రణాళికలు, దేశంలోనే మొదటిసారిగా జరుగుతున్న స్కిల్ సెన్సస్‌కి సహకారం అందించాలని కేంద్ర మంత్రి, సెంట్రల్ స్కిల్ డెవలప్మెంట్ అండ్

# సహించేది లేదు..



ఎస్పీ, ఆపైస్థాయి ఐపీఎసలకు రూ.12 లక్షలు ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పారు. ఇటీవల విధినిర్వహణలో మృతి చెందిన సీనియర్ ఐపీఎస్ రాజీవ్‌రతన్ కుమారుడికి గ్రేడ్–2 ఉద్యోగం, కమాండెంట్ మురళీ కుటుంబ సభ్యులకు డిప్యూటీ ఎమ్మార్వో ఉద్యోగం ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా సీఎం గుర్తు చేశారు.

**సమాజానికి రోల్‌మోడల్‌గా ఉండాలి..**

సమాజానికి పోలీసులు ఆదర్శంగా నిలవాలని సీఎం రేవంత్ సూచించారు. విధినిర్వహణలో సహనం కోల్పోతే కొత్త సమస్యలు వస్తాయన్నారు. 99 శాతం మంది నిబద్ధతతో పనిచేసి ఎక్కడో ఒక శాతం మంది తప్పు చేసినా.. మొత్తం పోలీస్ వ్యవస్థను వేలెత్తి చూపిస్తారని చెప్పారు. అలాంటి పరిస్థితి రానివ్వద్దన్నారు. పోలీసులు ఆత్మగౌరవంతో బతకాలని, ఎదుటివారు చులకనగా మాట్లాడే అవకాశం ఇవ్వొద్దని సూచించారు. పోలీసలకు ఎలాంటి లోటు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఉన్నతాధికారులు పోలీస్ సిబ్బందికి మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఎస్ఐబీ, గ్రేహౌండ్స్ లాంటి సంస్థలను ఏర్పాటు చేసి.. తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. మొహర్రం, బక్రీద్, క్రిస్మస్, వినాయక చవితి, హనుమాన్ జయంతి వంటి ఉత్సవాల సమయంలో మౌలిక సదుపాయాలు లేకపోయినా పోలీసులు అద్భుతంగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. ఇటీవల జరిగిన పోలీస్ నియామకాల్లో ఉన్నత విద్యనభ్యసించిన వారు కానిస్టేబుళ్లు, ఎస్సైలుగా చేరారని, గొప్ప లక్ష్యం కోసం యువత పోలీస్ ఉద్యోగంలో చేరుతున్నారని తెలిపారు. పోలీసులు బాధితులతో ఫ్రెండ్లీగా ఉంటూ నేరస్తులతో కఠినంగా వ్యవహరించాలన్నారు.

**పంజాబ్‌లో విపత్కర పరిస్థితులు..**

పంజాబ్‌లో యువత డ్రగ్స్‌కు బానిస అయ్యారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. డ్రగ్స్ విషయంలో ఆ రాష్ట్రం విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటోందన్నారు. తెలంగాణలో గత పదేళ్లలో గంజాయి, హెరాయిన్, కొకైన్ వంటి డ్రగ్స్ వినియోగం పెరిగిందని, రాష్ట్రంలో గంజాయి సాగు లేకపోయినా.. పొరుగు రాష్ట్రాల నుంచి తీసుకువస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల కట్టడికి తెలంగాణ యాంటీ నార్కొటిక్స్ బ్యూరోను ఏర్పాటు చేశామని తెలిపారు. హైదరాబాద్‌లో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఫిజికల్ పోలీసింగ్‌తోపాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) టెక్నాలజీని ఉపయోగించుకోవాలని పోలీస్ ఉన్నతాధికారులకు సీఎం సూచించారు. నేరగాళ్లు ఇప్పుడు సరికొత్త పద్ధతుల్లో వస్తున్నారని, సైబర్ నేరాల బారిన పడుతున్న వారిలో చదువుకున్నవారే ఎక్కువగా ఉంటున్నారని చెప్పారు. సైబర్ నేరాల కట్టడిలో తెలంగాణ పోలీసుల కృషిని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అభినందించారని గుర్తు చేశారు. కాగా, గత ఫిబ్రవరిలో కూంబింగ్ ఆపరేషన్‌లో మృతి చెందిన గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ ఆది ప్రవీణ్ కుటుంబాన్ని గోషామహల్ స్టేడియంలో సీఎం రేవంత్ పరామర్శించారు. తగినవిధంగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. పోలీస్ అమరుల సంస్మరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చిన విశ్రాంత ఐపీఎస్ అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. వారు కూర్చున్న వేదిక వద్దకు సీఎం స్వయంగా వెళ్లి మాట్లాడారు. కాగా ఈ సందర్భంగా స్టేడియంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదానం చేసిన సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు.

**సీఎంకు పోలీస్ సంఘం కృతజ్ఞతలు..**

పోలీస్ అమరుల కుటుంబాలను ఆదుకునేం దుకు ప్రభుత్వం గతంలో ఇస్తున్న ఆర్థిక సహాయాన్ని భారీగా పెంచడం పట్ల పోలీస్ అధికారుల సంఘం కృతజ్ఞతలు తెలిపింది. సీఎం నిర్ణయం పోలీస్ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై.గోపిరెడ్డి తెలిపారు.

**యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ భవనానికి శంకుస్థాపన**

పోలీసులు, పోలీసు అమరవీరుల కుటుంబాల పిల్లలకు, ఇతర యూనిఫామ్ సర్వీసు శాఖల ఉద్యోగుల పిల్లల కోసం ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా మంచిరేవుల గ్రామంలో 'యంగ్ ఇండియా పోలీస్ స్కూల్'ను ఏర్పాటు చేయనుంది. ఈ స్కూల్ ఏర్పాటుకు ప్రాథమికంగా అనుమతిస్తూ హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలు, ప్రమాణాలు, నివాస సౌకర్యాలు, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌తో పోలీసు పిల్లల కోసం ఒక ప్రత్యేక గురుకుల విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలంటూ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస(డీజీపీ) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఈ స్కూల్ ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఈ పాఠశాల భవనానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. మంచిరేవులలో గ్రేహౌండ్స్ విభాగానికి చెందిన భూమిలో 50 ఎకరాల విస్తీర్ణంలో ఈ పాఠశాలను నిర్మించనున్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఈ పాఠశాల అందుబాటులోకి వస్తుంది. మొదటగా 5 నుంచి 8వ తరగతి వరకు తరగతులు నిర్వహిస్తారు. ఆ తర్వాత ఆ పై తరగతులు ప్రారంభమవుతాయి. పోలీసతోపాటు యూనిఫాం సర్వీసులైన అగ్నిమాపక శాఖ, ఇతర విభాగాల్లో పనిచేసి వారి పిల్లలకు యంగ్ ఇండియా స్కూల్‌లో చదువుకునే అవకాశం కల్పించనున్నారు.

# ‘దీపం’తో దీపావళి!

డెలివరీ సమయంలో సిలిండర్ ధరను చెల్లించాల్సి ఉంటుంది. అందులో కేంద్ర ప్రభుత్వం తన రాయితీ రూ.25ను లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తుంది. మిగిలిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం రెండు రోజుల్లోనే లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తుంది. వెరసి... వారికి సిలిండర్ పూర్తి ఉచితంగా లభిస్తుంది. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికీ ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని పారదర్శకంగా వర్తింపజేయాలని, విమర్శలు లేకుండా చూడాలని చంద్రబాబు స్పష్టం చేశారు.

**‘సూపర్ సిక్స్’ హామీ...**

మహిళలకు ఇంటిఖర్చులు తగ్గించేందుకు ఉమ్మడిరాష్ట్రంలో ‘దీపం’ పథకం అమలులోకి తెచ్చామని, ఇప్పుడు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల ద్వారా వారికి ఎంతో మేలు జరుగుతుందని చంద్రబాబు పేర్కొన్నారు. “దీపం పథకం దీపావళి పండుగకు ఇళ్లల్లో వెలుగులు తెస్తుంది. వంట గ్యాస్ కోసం ఖర్చు చేసే డబ్బులను గృహిణులు ఇతర అవసరాలకు వాడుకోవచ్చు. అందుకే ఆర్థిక సమస్యలున్నా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీకి శ్రీకారం చుట్టాం” అని ముఖ్యమంత్రి తెలిపారు. అంతకుముందు.. ఈ పథకం అమలుకు తీసుకున్న చర్యలపై పౌరసరఫరాల శాఖ కార్యదర్శి జి.వీరపాండియన్ ముఖ్యమంత్రికి వివరించారు. ప్రతి 4నెలలకు ఒకటి చొప్పున ఉచిత సిలిండర్ తీసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పడుతుంది” అని వివరించారు.

# గ్రూప్-1 వాయిదాకు సుప్రీం నిరాకరణ..

అభ్యర్థులను గందరగోళానికి గురిచేస్తుందని వ్యాఖ్యానించింది. కాగా.. పిటిషనర్ తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్.. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పునకు పూర్తి విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం జీవో 29ని తీసుకొచ్చిందని పేర్కొన్నారు. “పద్నాలుగేళ్ల తర్వాత.. తెలంగాణ ఏర్పడిన తర్వాత తొలిసారిగా.. రాష్ట్రంలో గ్రూప్–1 పరీక్ష జరుగుతోంది. అభ్యర్థులు సుదీర్ఘకాలంగా ఈ ఉద్యోగంపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఈ ప్రక్రియ పూర్తయితే.. ఇప్పట్లో మళ్లీ గ్రూప్–1 భర్తీ జరగదు. అభ్యర్థులు ఈ సువర్ణావకాశాన్ని కోల్పోతే వారికి తీరని నష్టం జరిగినట్టే. కాబట్టి జీవో 29పై స్పష్టత వచ్చే వరకూ పరీక్షలు నిర్వహించొద్దు. వాయిదా వేయాలి” అని ధర్మాసనాన్ని కోరారు. దీనికి సీజేఐ.. “స్వయంప్రతిపత్తి కలిగిన పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను పరీక్షలు వాయిదా వేయాలని ఎలా ఆదేశించగలం?” అని ప్రశ్నించారు. ఇది అసాధారణమైన విషయమని వ్యాఖ్యానించారు. సిబల్ మాత్రం.. ఇది వేలాది మంది జీవితాలకు సంబంధించిన విషయమంటూ పరీక్ష వాయిదాకు పట్టుబట్టారు. ఎస్సీ, ఎస్టీ వర్సెస్ భూపేంద్ర యాదవ్ కేసులోని తీర్పు వివరాలను ధర్మాసనానికి అందించారు. అయినప్పటికీ.. ధర్మాసనం ఆయన వాదనలతో ఏకీభవించలేదు. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఎలా ఆపగలమని మరోసారి ప్రశ్నించింది.

**పిటిషన్ తిరస్కరణ..**

తెలంగాణ గ్రూప్–1 పరీక్షకు సంబంధించి హైకోర్టులో విచారణ జరుగుతోందని ప్రభుత్వం తరఫు సీనియర్ అడ్వొకేట్ నిరంజన్ రెడ్డి ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. గత నెల 31న ఈ కేసు హైకోర్టు ముందు విచారణకు వచ్చిందని.. టీజీపీఎస్సీ ఇప్పటికే ఈ కేసులో హైకోర్టు ముందు కౌంటర్ ఫైల్ చేసిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తమ వాదలను కౌంటర్ రూపంలో అందజేసేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. గ్రూప్–1 నియామక ప్రక్రియ పూర్తికి ఎంత సమయం పడుతుందని హైకోర్టు ప్రశ్నించగా.. పరీక్షలు నిర్వహించి, ఫలితాలు ప్రకటించేందుకు మరో మూడు నెలలు పడుతుందని టీజీపీఎస్సీ తెలిపిందని వెల్లడించారు. ఆ సమయంలో సిబల్ కలుగజేసుకుని.. మూడు నెలల సమయం పడుతుంది కాబట్టివెంటనే విచారణ చేపట్టాలని కోరగా, అందుకు ధర్మాసనం నిరాకరించింది. ఇప్పుడు మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడం సరికాదని పునరుద్ఘాటించింది. హైకోర్టులో తదుపరి విచారణ నవంబర్ 20న ఉన్నందున, ఫలితాల కంటే ముందే విచారణను ముగించాలని హైకోర్టును ఆదేశించి.. ఈ పిటిషన్‌ను తిరస్కరిస్తున్నట్టు పేర్కొంది.

# పల్లెలకివ్వకుండా ప్యాలెస్‌కు 500 కోట్లా?

### గత ఐదేళ్లలో ఆర్థిక సంఘం, పంచాయతీల డబ్బు దారిమళ్లించారు

### పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం చేశారు.. ఆ ప్రభుత్వంపై నెట్టేసి బాధ్యత నుంచి తప్పించుకోం

### సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టిపెట్టారు.. నివేదిక రాగానే ఎక్స్‌గ్రేషియాపై నిర్ణయం: పవన్



విజయనగరం, అక్టోబరు 21 : ‘రుషికొండలో ప్యాలెస్‌లు కట్టడానికి 500 కోట్లు ఖర్చుచేశారు. కానీ... గ్రామాల్లో మౌలిక సదుపాయాలు, మంచినీటి సరఫరా కోసం నిధులిచ్చేందుకు మాత్రం నాటి వైసీపీ పాలకులకు మనసు రాలేదు. ఆ నిధులు సద్వినియోగం చేసుకుని ఉంటే ఇలాంటి పరిస్థితులు వచ్చి ఉండేవి కాదు’ అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. డయేరియా ప్రబలిన విజయనగరం జిల్లా గుర్ల గ్రామంలో సోమవారం ఆయన పర్యటించారు. ఆ తర్వాత కలెక్టరేట్‌లో ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి, అక్కడే మీడియాతో మాట్లాడారు. ప్రజలకు సురక్షితమైన తాగునీరు ప్రాథమిక హక్కు అని, గుర్లలో డయేరియాతో 10 మంది వరకు చనిపోవడం బాధాకరమని అన్నారు. మృతుల సంఖ్య విచారణలో తెలుస్తుందన్నారు. గత ప్రభుత్వాలు చేసిన తప్పిదాలను వారసత్వంగా తీసుకోకూడదని, ఇప్పుడు ఎవరినీ నిందించే సమయం కాదని తెలిపారు. మృతుల కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు. ఈ సమస్యను లోతుగా విశ్లేషిస్తే.. గత ఐదేళ్లు ప్రభుత్వం పంచాయతీ నిధులు సద్వినియోగం చేయలేదని, పారిశుధ్యంపై నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ధ్వజమెత్తారు. అలాగని గత ప్రభుత్వం మీద నెట్టేసి తాము బాధ్యతల నుంచి తప్పుకోలేదన్నారు. గుర్ల ఘటనపై సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించారని, ఇందుకోసం సీనియర్ ఐఏఎస్ అధికారి విజయానంద్‌ను నియమించార ని, దీనిపై ఆయన నివేదిక ఇస్తారని చెప్పారు. ఆ తర్వాత మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియాపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. తాను మానవతా కోణంలో మృతుల కుటుంబాలకు రూ.లక్ష చొప్పున సాయం అందిస్తానని ప్రకటించారు. ఇటీవల గుడివాడలోని వెలుగొండలో పల్లె పండగలో కలుషిత నీటి సమస్యపై ప్రజలు చెప్పారని, వెంటనే నీటి పరీక్షలు జరిపించి నిధులు కేటాయించామని చెప్పారు. గుర్లలో చంపావతి తాగునీటి సోర్స్ పాయింట్ పరిశీలించామని, ఒక లైన్ గుర్లకు.. మరో లైన్ గరివిడికి వెళ్తున్నాయని, గుర్ల వెళ్లే లైన్‌లో నీరు కలుషితమైనట్లు ప్రాథమికంగా అంచనాకు వచ్చినట్లు చెప్పారు. ఉత్తరాంధ్రలో వాగులు, గెడ్డలను పరిశుభ్రంగా ఉండేలా చేస్తామన్నారు. ఈ నెల 18వ తేదీన జలజీవన్ మిషన్ పనులకు సంబంధించి రూ.580 కోట్లు విడుదల అయ్యాయని, ఆ నిధులను పూర్తి స్థాయిలో వినియోగిస్తున్నామని తెలిపారు. జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు కిమిడి కళా వెంకట్రావు, కోళ్ల లలిత కుమారి, పూసపాటి అదితి గజపతిరాజు, లోకం మాధవి, జిల్లా కలెక్టర్ బీఆర్ అంబేద్కర్, మన్యం జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**పీహెచ్‌సీలో వైద్యసేవలపై పవన్ ఆరా**

డిప్యూటీ సీఎం పవన్ చంపావతి నదిలోని పంపుహౌస్‌ను కూడా పరిశీలించారు. అక్కడి నుంచి గుర్ల పీహెచ్‌సీకి వచ్చి డయేరియా బాధి తులకు అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆరుగురు బాధితుల వద్దకు వెళ్లి పరామర్శించారు. అక్కడి నుంచి గ్రామంలోకి వెళ్లారు. రామమందిరం వద్ద ఉన్న కలిశెట్టి సీతమ్మ ఇంటి వద్దకు వెళ్లారు. బాధితులు, మృతుల కుటుంబ సభ్యులను అక్కడకు పిలిపించి మాట్లాడారు. ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. తాను సొంతంగా ఆదుకుంటానని భరోసా ఇచ్చారు.

**దివ్యాంగురాలికి పవన్ భరోసా**

విజయనగరం అక్టోబరు 21 : గుర్ల గ్రామానికి వచ్చిన డిప్యూటీ సీఎం పవన్‌ను కలిసేందుకు విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండలం మెయిద గ్రామానికి చెందిన దివ్యాంగురాలు బి.రమాదేవి మండుటెండలో రోడ్డుపక్కన కూర్చుంది. ఆమెను చూసి కారు ఆపిన పవన్ సమస్య తెలుసుకున్నారు. తనకు రూ.6 వేలు మాత్రమే ఫించన్ ఇస్తున్నారని, 90 శాతం వైకల్యం ఉన్నవారికి రూ.15 వేలు ఇవ్వాల్సి ఉందని రమాదేవి కోరిది. అధికారుల తో మాట్లాడతానని పవన్ ఆమెకు భరోసా ఇచ్చారు.



# డైట్, కాస్మెటిక్ చార్జీలు 40% పెంపు?

**ఉన్నతాధికారుల కమిటీ సిఫారసు.. డిప్యూటీ సీఎం భట్టికి నివేదిక అందజేత**

**26న క్యాబినెట్ భేటీలో నిర్ణయం?.. 16 ఏళ్ల తర్వాత కాస్మెటిక్ చార్జీల పెంపు**

**రాష్ట్ర వ్యాప్తంగా గురుకులాలు, హాస్టల్ విద్యార్థులకు వర్తింపు**

**7,65,705 మంది విద్యార్థులకు లబ్ధి**

హైదరాబాద్, అక్టోబరు 21 : రాష్ట్రంలోని గురుకుల విద్యాలయాలు, సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల నెలవారీ డైట్, కాస్మెటిక్ చార్జీలు పెరగనున్నాయి. ఇవి దాదాపు 40 శాతం మేర పెరిగే అవకాశాలున్నాయి. దీనివల్ల 7.65 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరనుంది. చార్జీల పెంపు కోసం ప్రభుత్వం నియమించిన ఉన్నతాధికారుల కమిటీ సోమవారం సచివాలయంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు నివేదికను సమర్పించింది. ప్రస్తుతమున్న చార్జీలకు అదనంగా 40 శాతం మేర పెంచాలంటూ కమిటీ సిఫారసు చేసింది. దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది. 26న జరిగే క్యాబినెట్ సమావేశంలో కమిటీ నివేదికపై చర్చించి నిర్ణయం తీసుకోవచ్చని సమాచారం. నిజానికి సంక్షేమ హాస్టళ్లు, గురుకుల విద్యార్థుల కాస్మెటిక్ చార్జీలు 16 ఏళ్ల నుంచి , డైట్ చార్జీలు ఏడేళ్ల నుంచి పెరగడం లేదు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం వీటి గురించి పెద్దగా పట్టించుకోలేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత... ఈ చార్జీలను పెంచాలంటూ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, కవ్వంపల్లి సత్యనారాయణ, వేముల వీరేశం తదితరులు సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టికి విజ్ఞప్తి చేశారు. సీఎం సూచన మేరకు డిప్యూటీ సీఎం భట్టి ఈ నెల 17న బీసీ సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం అధ్యక్షతన ఉన్నతాధికారుల కమిటీని ఏర్పాటు చేశారు. డైట్, కాస్మెటిక్ చార్జీల పెంపు కోసం ఈ కమిటీ పలు అంశాలను పరిశీలించింది. గత ప్రభుత్వం కాస్మెటిక్ చార్జీలపై నియమించిన కమిటీ 2023, మార్చి 1న ఇచ్చిన నివేదికను కూడా పరిశీలించింది. 2022, ఫిబ్రవరి 22న మహిళా శిశు సంక్షేమ శాఖ.... దివ్యాంగుల వసతి గృహాల్లోని విద్యార్థులకు పెంచిన డైట్ చార్జీలను పరిగణనలోకి తీసుకున్నది. అన్నీ పరిశీలించి 40 శాతం మేర నెలవారీ కాస్మెటిక్ , డైట్ చార్జీలను పెంచాలంటూ ప్రభుత్వానికి సిఫారసు చేసింది. ఈ చార్జీలను పెంచడం వల్ల రాష్ట్రంలోని గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లోని 7,65,705 మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందని కమిటీ వివరించింది.

# రాష్ట్రంలో ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పన

ఆంత్రప్రెన్యూర్‌షిప్ అధికారులను ఏపీ ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. ఢిల్లీలోని కౌశల్ భవన్‌లో స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఆంత్రప్రెన్యూర్‌షిప్ శాఖ కేంద్రమంత్రి జయంత్ చౌధురి, సెక్రటరీ అతుల్ కుమార్ తివారీ, నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సీఈవో వేద్ మణి తివారీలతో ఏపీ మంత్రి నారా లోకేష్, ఉన్నతాధికారులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏపీలో చేపట్టనున్న స్కిల్ సెన్సస్‌పై మంత్రి లోకేష్ స్పెషల్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. స్కిల్ సెన్సస్ లక్ష్యం, ఎలా చేపడుతున్నారని కేంద్రమంత్రి ఆరా తీశారు. స్కిల్ సెన్సస్ పైలెట్ ప్రాజెక్టు పూర్తి కాగానే గుర్తించిన లోటుపాట్లు సరిచేసి రాష్ట్ర వ్యాప్తంగా చేపడతామని లోకేష్ వివరించారు. కూటమి ప్రభుత్వం ఐదేళ్లలో లక్షలాది ఉద్యోగాల కల్పనే ప్రధాన లక్ష్యంగా స్కిల్ డెవలప్మెంట్, స్కిల్ సెన్సస్ చేపట్టిందని మంత్రి తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ లక్ష్యం చేరుకునేందుకు కేంద్ర ప్రభుత్వం, నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, మంత్రిత్వశాఖల నుంచి ఏపీకి ఏమేం కావాలో వివరిస్తూ ఓ లేఖను మంత్రి నారా లోకేష్ అందజేశారు. విజనరీ లీడర్ చంద్రబాబు నాయకత్వంలో నైపుణ్యం గల మానవవనరులను ఏపీ నుంచి అందించే లక్ష్యంగా పనిచేస్తున్నామని, దీని కోసం స్కిల్ డెవలప్మెంట్ కేంద్ర సంస్థలు ఏపీలో ఏర్పాటు చేయాలని కోరారు.

# తప్పుడు ప్రకటనలతో సీఎం స్థాయి తగ్గించకు

**బిడ్డ పుట్టక ముందే కుల్లా కుట్టినట్లు రేవంత్ మాటలు**

**పునరుజ్జీవం పేరుతో ప్రజాధనం లూటీ: హరీశ్‌రావు**



హైదరాబాద్, అక్టోబరు 21 : ఉద్యోగాల భర్తీ గురించి వివరాలు కావాలంటే ఆర్థిక శాఖ నుంచి తెప్పించుకో తప్పుడు ప్రకటనలు చేస్తూ ముఖ్యమంత్రికి ఉండే స్థాయిని తగ్గించకని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. కేసీఆర్ ఇచ్చిన 30 వేల ఉద్యోగాల నోటిఫికేషన్లకు నియామకపత్రాలు ఇచ్చి డబ్బా కొట్టుకుంటున్నావ్ అంటూ సీఎంను ఎద్దేవా చేశారు. పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో సీఎం ప్రకటించడాన్ని హరీశ్‌రావు తప్పుబట్టారు. సీఎం వంద సార్లు చెప్పినంత మాత్రాన అబద్ధాలు నిజమైపోవని తెలుసుకోవాలని సోమవారం ఒక ప్రకటనలో సూచించారు. గ్రూప్–1 విషయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఆకాంక్షలను కాలరాస్తూ కర్కశంగా, కఠినంగా వ్యవహరించిన రేవంత్‌ను తెలంగాణ సమాజం క్షమించదని, నిరుద్యోగులను లాఠీలతో కొట్టి, అరెస్టులు చేసిన సీఎం వైఖరిని విస్మరించదని పేర్కొన్నారు. ఉద్యోగాల ఆశచూపి మోసంచేసి అధికారంలోకి వచ్చిన మీకు నిరుద్యోగులే బుద్ధి చెబుతారని హరీశ్‌రావు హెచ్చరించారు. మూసీపై పూటకో మాట మాట్లాడుతున్న సీఎంను చూసి ఊసరవెల్లి కూడా సిగ్గు పడుతోందని ఎద్దేవా చేశారు. పలు సందర్భాల్లో బిడ్డ పుట్టక ముందే కుల్లా కుట్టినట్లు డీపీఆర్ లేకుండా లక్షన్నర కోట్లు ఖర్చవుతుందని చెప్పడం కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లుతుందని విమర్శించారు. మూసీ పేరుతో ప్రజాధనం లూటీ చేయాలన్న కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రను బట్టబయలు చేస్తామని హరీశ్‌రావు హెచ్చరించారు.

# పోలీసు అమరవీరులకు ఏమి చేసిన రుణం తీర్చుకోలేం

## మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్






**మహబూబాబాద్/కొత్తగూడ,అక్టోబర్ 21(డైలీ రిపోర్ట్):** మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం 8:00 నుండి మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో పరేడ్ కమాండర్ అనిల్ గారి ఆద్వర్యంలో స్మ్రితి పరేడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్, ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్పి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా వివిధ శాఖలకు చెందిన 214 మంది పోలీస్ అధికారులు ఉగ్రవాదులు, తీవ్రవాదులతో పోరాడి దేశ రక్షణ కోసం అమరులయ్యారని, ఈ పోలీస్ అమర వీరుల త్యాగాలను మనమందరం అనుక్షణం సంస్మరించుకుంటూ దేశ రక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని ఆకాంక్షించారు. ఈనెల 21 నుండి వారం రోజులపాటు పోలీస్ అమరావరులను స్మరించుకుంటూ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నమని ఎస్పీ తెలిపారు. అనంతరం అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య దేశ వ్యాప్తంగా అమరులైన పోలీస్ అధికారుల పేర్లు చదివి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ దేశ రక్షణలో ప్రాణాలు వదిలిన పోలీసు అమరవీరులకు ఏమి చేసిన రుణం తిర్చుకోలేము.పోలీసులు ప్రజలకు చేసే సేవలను కొనియాడారు. లడఖ్ లోని అక్సాయ్చిన వద్ద సముద్ర మట్టానికి 16-18 వేల అడుగుల ఎత్తులో ఉన్న భూభాగం హాట్‌స్ప్రింగ్స్ ప్రాంతం, 1959 అక్టోబర్ 21వ తేదిన లడఖ్ సరిహద్దు ప్రాంతంలో కాపలా కాస్తున్న 10మంది సి.ఆర్.పి. జవానులు తమకంటే ఎక్కువ సంఖ్యాబలమూ, ఆయుధ బలమూ ఉన్న చైనా సైనికులతో వీరోచితంగా పోరాడి అమరులయ్యారు. పూరన్సంగ్, శర్వణ్స్, హంగ్ జిత్ సుబా, ఇమాన్ సింగ్, ధరం సింగ్, శినాథ్ ప్రసాద్, శ్చేరింగ్ నోర్బు నోర్బులామా, బేగ్రాజ్, మఖన్లాల్లు తమ కర్తవ్యపాలనలో ఆనాడు అమరులయిన జవానులు. తమ శక్తినిమించిన పోరాటంలో ప్రాణాలు వదిలిన ఈ పది మంది పోలీసులు వీరోచిత కృత్యం దేశ ప్రజలలో విషాదంతో పాటు ఆరాధనాభావాన్ని కూడా కలిగించింది. దేశ గౌరవ రక్షణలో ప్రాణాలర్పించిన పోలీసులు తమతోటి జవాన్ల కార్యసాధనకు ప్రేరణలౌతారు. వీరు దేశ ఔనత్యాన్ని, వైభవాన్ని, ఆత్మ గౌరవాన్ని నిలబెట్టగలుగుతారు. 1960 జనవరిలో జరిగిన రాష్ట్రాల పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్ల సమావేశంలో ప్రతి అక్టోబర్ 21ని పోలీసు అమర వీరుల సంస్మరణ దినం (ఫ్లాగ్ డే) గా పాటించాలని నిర్ణయించారు. నాటి నుండి అక్టోబర్ 21వ తేదిని పోలీసు సంస్మరణదినం (ఫ్లాగ్ డే) గా జరుపుకుంటున్నాం అన్నారు. మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఇటీవల వచ్చిన వరదలలో ప్రాణాలు పణంగా పెట్టి ప్రజలను రక్షించారాని కొనియాడారు.అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికారులు, పోలీస్ అధికారులు అమర వీరుల స్తూపం వద్ద పుష్ప గుచ్చం ఉంచి నివాళులు అర్పించారు.



## పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుందాం ఎస్ఐ కుశ కుమార్

**కొత్తగూడ, అక్టోబర్ 21(డైలీ రిపోర్ట్):** కొత్తగూడ మండల కేంద్రంలో స్థానిక ఎస్ఐ కుశ కుమార్ ఆధ్వర్యంలో క్రొవ్వొతుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కుశ కుమార్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎంతో మంది తమ విలువైన ప్రాణాలను కోల్పోయారని అన్నారు. దేశ రక్షణలో ప్రాణాలు వదిలిన పోలీసు అమరవీరులకు ఏమి చేసిన రుణం తిర్చుకోలేము. తమ శక్తిని మించిన పోరాటంలో ప్రాణాలు వదిలిన పోలీసులు వీరోచిత కృత్యం దేశ ప్రజలలో విషాదంతో పాటు ఆరాధనాభావాన్ని కూడా కలిగించిందని అన్నారు. దేశ వ్యాప్తంగా వివిధ శాఖలకు చెందిన 214 మంది పోలీస్ అధికారులు ఉగ్రవాదులు, తీవ్రవాదులతో పోరాడి దేశ రక్షణ కోసం అమరులయ్యారని, ఈ పోలీస్ అమర వీరుల త్యాగాలను మనమందరం అనుక్షణం సంస్మరించుకుంటూ దేశ రక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని ఆకాంక్షించారు. నిత్యం ప్రజలకోసం, దేశం కోసం తమ కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రాణాలను ప్రజా జీవితానికి అంకితం చేసిన పోలీస్ అమరులను స్మరించుకోవాలని కోరారు. ఈ క్రోవ్వొత్తుల కార్యక్రమంలో గంగారం ఎస్ఐ రవి కుమార్, అధికారులు,యువత, పోలీస్ బృందం పాల్గోన్నారు.

## స్వచమైన అయోడిన్ ఉప్పునే వాడాలి

### మహబూబాబాద్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగేశ్వర్ రావు



మహబూబాబాద్,అక్టోబర్ 21(డైలీ రిపోర్ట్): ప్రపంచ అయోడిన్ లోప రుగ్మతల నివారణ దినోత్సవము సందర్భంగా సోమవారం పట్టణంలోని వికాస్ జూనియర్ కాలేజీ నందు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ గుండాల మురళీధర్ మాట్లాడుతూ అయోడిన్ కలిగిన ఉప్పును మాత్రమే వంటల్లో ఉపయోగించేలా ఆరోగ్య సిబ్బంది ప్రజల్లో అవగాహన కలిగించాలని, అయోడిన్ లోపం వల్ల వచ్చే వివిధ రకాల ఆరోగ్య సమస్యలను వివరించాలని పేర్కొన్నారు. అయోడైజ్డ్ ఉప్పు వాడకం వల్ల సరియైన పెరుగుదల, చురుకుతనం, మంచి శారీరక మానసిక ఆరోగ్యం, జ్ఞాపకశక్తి ఉంటుందని అయోడిన్ లోపం వల్ల గర్భ స్రావం, మృత శిశు జననం, మరుగుజ్జు తనం, బుద్ధి మాంద్యత, గాయిటర్ (గొంతు వాపు) ఉంటుదన్నారు. ప్రజలు ప్రతి రోజు ఉప్పు వాడకాన్ని 5 గ్రాములకే పరిమితం చేయాలని సూచించారు. తెలంగాణలో గాయిటర్ ప్రివలెన్స్ రేటు 8.7% ఉందన్నారు.ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగేశ్వర్ రావు మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది అయోడిన్ టెస్ట్ కిట్స్ ద్వారా దుకాణాలు, గృహ సందర్శన సమయంలో వారు వాడుతున్న ఉప్పును పరీక్షించడం జరుగుతుందన్నారు.వారం రోజుల పాటు ఆరోగ్య సిబ్బంది ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉప్పును మూత వున్న డబ్బాలలో నిల్వ ఉంచుకోవాలని, సాధారణంగా వంటలు వండి అయిపోయి పొయ్యి నుండి దించిన తరువాత ఉప్పును వేయాలని, ఊరగాయలు, పచ్చళ్ళు, అప్పడాల లో కూడా అయోడిన్ ఉప్పునే వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగేశ్వర్ రావు, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, కళాశాల కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్, వీరయ్య, హెల్త్ ఎడ్యుకే టర్ లు రాజు, గీత, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## పది రూపాయల నాణెంపై అపోహలు నమ్మొద్దు

### ఇండియన్ బ్యాంక్ మేనేజర్ నరేష్

మహబూబాబాద్/కొత్తగూడ, అక్టోబర్ 21(డైలీ రిపోర్ట్): పది రూపాయల నాణెం చెల్లుబాటుపై ప్రజల్లో ఉన్న అపోహను తొలగించి, అన్ని వర్గాలతో వాడకంలోకి తెచ్చేందుకు ఇండియన్ బ్యాంకు ప్రయత్నాలను ముమ్మరం చేసింది. అటు దుకాణదారులు, ఇటు వినియోగదారులకు నమ్మకాన్ని కలిగించి వాటి చలామణి పెంచేందుకు వీలుగా మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలకేంద్రంలో ప్రచారాన్ని ప్రారంభించింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముద్రించినటువంటి ప్రతి నాణెం చెల్లుతుందని పది రూపాయల కైన్ చెల్లదనే అపోహలు నమ్మొద్దని, ప్రతి ఒక్క షాపు యజమానులు 10 నాణెం తీసుకోవాలని ఇండియన్ బ్యాంక్ మేనేజర్ నరేష్ అన్నారు. ప్రజలకు అర్ధమయ్యే రీతిలో అవగాహన కల్పించాలని వాటిని చలామణి చేయాల్సిందిగా షాపులకు వెళ్లి అవగాహన కల్పించారు.



## బిజెపి నాయకులు తహసిల్దార్ కు వినతి పత్రం

**నంగునూరు ,అక్టోబర్ 21 (డైలీ రిపోర్ట్):** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలో వరికోతలు ప్రారంభమై పది రోజులు కావస్తున్న నేటికి కొనుగోలు కేంధ్రాలు మండల వ్యాప్తంగా ప్రారంభించలేదని వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని బిజెపి నంగునూర్ మండల అధ్యక్షుడు వెంకటరాంరెడ్డి,బిజెపి సీనియర్ నాయకుడు రజినీకర్ రెడ్డి,కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతి రెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ మేరకు మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సరితకు వద్ద కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంబమయ్యేలా చూడాలని వినతి పత్రం అందజేశారుఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ప్రతి గింజకు 500 ల బోనస్ ఇవ్వాలని భారతీయ కిసాన్ మోర్చా తరుపున డిమాండ్ చేశామన్నారు ప్రభుత్వం సరైన సమయానికి కోనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడంతో రైతులు ఆకస్మిక వర్షాలకు ఇబ్బందులకు గురై, దళారులకు తక్కువ ధరకు విక్రయించాల్సిన దుస్థితి నెలకొన్నదని ఇప్పటికైనా, ప్రభుత్వం మెల్కోని వెంటనే కోనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు రజనీకర్ రెడ్డి, బిజెపి మండల ఉపాధ్యక్షుడు కోల సతీష్ గౌడ్, నాయకులు పప్పు సురేందర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి,బూరుగు శ్రీనివాస్ గౌడ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## సంస్కృతిక శాఖ డైరెక్టర్ పుట్టినరోజు వేడుక ఘనంగా నిర్వహించిన కాత్లే శ్రీధర్



**ఆదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో:** తెలంగాణ మట్టి కళా రూపాలకు పట్టం పట్టి యావత్తు తెలంగాణ సకల కళలకు పునర్ వైభవం నింపుతూ కళాల పట్ల ఎంతో ప్రేమ అనురాగాలతో కళాకారుల పట్ల అపార గౌరవంతో మర్యాదపూర్వకంగా ప్రతి ఒక్క కళాకారుని తన స్వచ్ఛమైన మనసుతో పలకరిస్తూ ప్రతి ఒక్క కళాకారునికి చక్కని అవకాశాలు కల్పిస్తూ వాళ్లకి మంచి చెడుల్లో అన్నదమ్ముల చూసుకుంటూ తెలంగాణ రాష్ట్ర కీర్తి ప్రతిష్టల కోసం అహర్నిశలు కృషి చేస్తూ ఆదివాసీ కళారూపాలపై ఎనలేని మమకారం చూపిస్తూ ఆదివాసీ కళని మరియు తెలంగాణ రాష్ట్ర కళారూపాలని యావత్తు ప్రపంచానికి పరిచయం చేస్తూ కొన్ని వేల మంది కళాకారులను తీర్చిదిద్దుతూ ప్రాచిన కళారూపాలను నమ్ముకుని ఉన్న కళాకారులకు ప్రోత్సహిస్తూ కళారూపాలకు ఒక నూతన అధ్యాయంగా నిలుస్తూన్నారు కావున వారి జన్మదిన వేడుకలలో భాగంగా ఈరోజు ఇక్కడ కేంద్రంలో గల జడ్పీఎస్ఎస్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు అన్ని దానాల కంటే గొప్పదనం విద్యాదానం అనే నినాదంతో ఏటువంటి ఆపద పరిస్థితుల్లో ఉన్న అటువంటి వాటికి పరిష్కారం చూపించేది విద్య ఒక్కటే కావున పిల్లలంతా



విద్య వైద్య ఆరోగ్య రంగాల వైపు దూసుకెళ్లాలని పిల్లలకు నోట్ బుక్స్ పెన్నుల పంపిణీ కార్యక్రమం నిర్వహించి.... జన హృదయ బాంధవుడు తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ మరియు సౌత్ సెంట్రల్ జోన్ కల్చర్ సెంటర్ మినిస్ట్రీ ఆఫ్ కల్చర్ బోర్డు మెంబర్ డాక్టర్ కే విశ్వకర్మ గారికి ఆదివాసీ సకల కళా సంక్షేమ సంఘం తరపున మరియు ఆదివాసీ సమాజం పక్షాన మీకు మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు..... ఈ కార్యక్రమంలో ఆదివసీ సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ ప్రముఖ ఆదివాసీ కళాకారుడు కాత్లే శ్రీధర్ కార్యదర్శి ఆనంద్ ప్రధానోపాధ్యాయ రమణారెడ్డి ప్రకాష్ మరియ పిల్లలు తదితరులు పాల్గొన్నారు ..

# జర్నలిస్టుల ఆరోగ్య పథకాన్ని అమలు చేయండి

## మంత్రి దామోదర రాజనరసింహాతో టీయూడబ్ల్యూజే భేటీ



**హైదరాబాద్ /సంగారెడ్డి/ మెదక్/సిద్దిపేట ,అక్టోబర్21(డైలీ రిపోర్ట్ ):** గత ఐదేళ్ల నుండి రాష్ట్రంలో జర్నలిస్ట్స్ హెల్త్ స్కీం (%జీఎూ%) సక్రమంగా అమలుకాక పోవడంతో జర్నలిస్టులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే అది అమలయ్యేలా పగడ్బందీ చర్యలు చేపట్టాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సి. దామోదర రాజనర్సింహాను తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) కోరింది. మంగళవారం నాడు టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ నైత్వంలో ప్రతినిధి బృందం బంజారా హిల్స్ లోని ఆరోగ్యశ్రీ కార్యాలయంలో, మంత్రి దామోదర రాజనర్సింహాను, రాష్ట్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు ఆర్.వి.కర్ణన్ ను కలిసి జర్నలిస్టుల ఆరోగ్య పథకం అమలుపై చర్చింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రభుత్వ ఉద్యోగులతో పాటు జర్నలిస్టులకు %జుజీఎూ% పథకాన్ని ప్రవేశపెట్టి, హెల్త్ కార్డులు జారీ చేయగా, ఆ పథకం 2019వరకు సక్రమంగా పనిచేసిందని విరాహత్ అలీ తెలిపారు. కారణాలు ఏమిటో తెలియదు కానీ గత ఐదేళ్లుగా వైద్యం కోసం జర్నలిస్టులు కార్పొరేట్ ఆసుపత్రులకెళ్తే హెల్త్ కార్డులను తిరస్కరిస్తున్నారని ఆయన మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఐదేళ్ల కాలంలో వివిధ ప్రమాదాలు, కరోనా కాటు, ఆయా వ్యాధులకు గురై రాష్ట్రంలో దాదాపు 300మంది జర్నలిస్టులు అకాలమరణానికి గురైనట్లు ఆయన తెలిపారు. పథకం అమలుకాక పోవడంతో పలువురు జర్నలిస్టులు అప్పులు చేసి చికిత్స పొందుతున్నట్లు ఆయన విచారం వ్యక్తం చేశారు. వెంటనే ఆరోగ్య పథకాన్ని పునరుద్ధరించి జర్నలిస్టులకు ఆరోగ్య భద్రతా కల్పించాలని మంత్రి దామోదర రాజానరసింహాను కోరారు. మంత్రిని కలిసిన టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందంలో రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్కూరి రాములు, రాష్ట్ర కార్యదర్శులు వరకాల యాదగిరి, కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి, హెల్త్ కమిటీ కన్వీనర్ ఏ.రాజేష్, %ఎఖజీ% అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్ లు ఉన్నారు.

**త్వరలో ఉన్నత స్తాయి సమావేశం: మంత్రి దామోదర రాజనరసింహా**

ఆరోగ్య పథకం విషయంలో జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వ ఉద్యోగులతో పాటు జర్నలిస్టులకు ఆరోగ్య పథకాన్ని పటిష్టంగా అమలుచేసే విషయంలో త్వరలో శాఖా పరంగా ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించి చర్చిస్తామని టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి మంత్రి దామోదర రాజనరసింహా హామీ ఇచ్చారు. ఈ పథకాన్ని ట్రస్ట్ ద్వారనైనా, థర్డ్ పార్టీ ఏజెన్సీల ద్వారనైనా నిర్వహించేందుకు ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అధికారులతో సమావేశమై, తదుపరి జర్నలిస్టు, ఉద్యోగ సంఘాల బాధ్యులతో సమావేశం నిర్వహిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

# పొద్దటూర్ లో సీసి రోడ్ల నిర్మాణం చేపట్టిన శంకర్ పల్లి మాజీ ఎంపీపీ బొల్లారం ప్రవళిక వెంకట్ రెడ్డి

**పొద్దటూర్ మాజీ ఎంపిటిసి శంకర్ పల్లి మండల మాజీ ఎంపిపి ఆధ్వర్యం ప్రారంభమైన సిసి రోడ్ల నిర్మాణం**

**ఎంపిటిసి నిధులతో గ్రామ అభివృద్ధి పనులు, హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజల**



శంకర్ పల్లి అక్టోబర్ 21: (డైలీ రిపోర్ట్): రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం, పొద్దటూర్ గ్రామం లో గత కొంతకాలంగా పెండింగ్ లో ఉన్న సిసి రోడ్డు పనులను, శంకర్ పల్లి మండల మాజీ వైస్ ఎంపిపి బొల్లారం ప్రవళిక వెంకట్ రెడ్డి ఆధ్యర్యంలో పొద్దటూర్ మాజీ వార్డు మెంబర్ కవేలి రాంరెడ్డి సోమవారం నాడు లాంఛనంగా ప్రారంభించాడు. గ్రామం లోని హనుమాన్ టెంపుల్ సమీప బస్తీలలో లోని, నాలుగు వీధులలో వివిధ కారణాల చేత పెండింగ్ లో ఉన్న సిసి రోడ్లను ఎంపిటిసి నిధులతో, పొద్దటూర్ గ్రామ మాజీ ఎంపిటిసి బొల్లారం ప్రవళిక వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పొద్దటూర్ మాజీ వార్డు మెంబర్ కవేలి రామ్ రెడ్డి సిసి రోడ్ల నిర్మాణ పనులు వేగవంతం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల సౌకర్యార్థం ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికైన నేను ముందుంటానని, ఇది వరకు గ్రామం లో వివిధ బస్తీలలో సిసి రోడ్లు నిర్మించడం జరిగిందని అన్నారు. మన గ్రామ మాజీ ఎంపిటిసి, మన శంకర్ పల్లి మండల మాజీ ఎంపిపి బొల్లారం ప్రవళిక వెంకట్ రెడ్డి గారు మన గ్రామ ప్రజల నమ్మకాన్ని ఏమాత్రం వమ్ముచేయకుండా గ్రామాభివృద్ధి లో తన వంతు బాధ్యతను సమర్ధవంతంగా నెరవేరుస్తూ మన గ్రామానికి నిధులు తీసుకురావడం లో సఫలీకృతమయ్యారని మన గ్రామానికి బొల్లారం వెంకట్ రెడ్డి చేస్తున్న సేవలు మరువలేనివి కొనియాడారు. ఈ సందర్భంగా బొల్లారం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గతం లో కూడా, ప్రభుత్వం నుండి మన గ్రామానికి రావాల్సిన వృద్ధాప్య ఫించన్ వంటి వివిధ రకాల ప్రభుత్వ పథకాలు మన గ్రామానికి గణనీయంగా తీసుకురావడం జరిగిందని, గ్రామానికి ఎలాంటి నిధులు అవసరమున్న అధికారులను ఒప్పించి, మెప్పించి తీసుకొచ్చే బాధ్యతను సంపూర్ణంగా నెరవేరుస్తూ,నిర్విరామంగా కృషి చేయడం జరిగిందన్నారు.గ్రామంలో కొన్ని చోట్ల సిసి రోడ్ల నిర్మాణ పనులు పెండింగ్ లో ఉన్నాయి.వాటిని కూడా త్వరలో పూర్తి చేస్తామని అన్నారు. బొల్లారం వెంకట్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల గ్రామ ప్రజలు యువకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కష్టకాలంలో సిసి రోడ్ల నిర్మాణ పనులు తన భుజాన వేసుకుని వేగవంతం చేసిన పొద్దటూర్ మాజీ వార్డు సభ్యులు కవేలి రామ్ రెడ్డిని గ్రామ ప్రజలు అభినందిస్తూ.., వార్డు మెంబర్ గా కవేలి రాంరెడ్డి నూరు శాతం తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాడని అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమం లో పొద్దటూర్ గ్రామ మాజీ సర్పంచ్ ఏనుగు నర్సింహా రెడ్డి, పొద్దటూర్ గ్రామ మాజీ ఎంపిటిసి శంకర్ పల్లి మాజీ ఎంపిపి బొల్లారం ప్రవళిక వెంకట్ రెడ్డి, బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గండిచర్ల గోవర్ధన్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ సురకంటి మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కె శ్రీనివాస్, మాజీ డిప్యూటీ సర్పంచ్ బండ నర్సింహా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యులు బొల్లారం మోహన్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు కవేలి జంగారెడ్డి, మాజీ వార్డు సభ్యులు కవేలి రాంరెడ్డి, మాజీ వార్డు సభ్యులు చాకలి రాములు, మాజీ వార్డు సభ్యులు అజేందర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు కవేలి గోవర్ధన్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు దర్ని కృష్ణ, గ్రామ బిల్ కలెక్టర్ ల్యాగల మల్లేష్,పెద్దలు పట్నం రాజి రెడ్డి, ఎనికేపల్లి రాంచందర్, నాని బుచ్చయ్య, బొల్లారం జంగా రెడ్డి,మేకల రఘుపతి రెడ్డి, ఏనుగు సంజీవ రెడ్డి, పులకండ్ల గోపాల్ రెడ్డి, క్రాంతి యూత్ వైస్ ప్రసిడెంట్ నాని మల్లేశం, గ్రామ యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## శంకర్‌పల్లి నుండి శబరిమలకు పాదయాత్రగా బయలుదేరిన స్వాములు

శంకర్‌పల్లి: అక్టోబర్ 21: (డైలీ రిపోర్ట్): శంకర్‌పల్లి నుండి శబరిమల వరకు పాదయాత్రను సోమవారం పట్టణానికి చెందిన అయ్యప్ప స్వాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వేద మంత్రోత్సవాల నిర్వహించి స్వాములకు ఇరుముడి కట్టారు. ప్రశాంత్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప దీక్ష పరులు శబరిమల మహాపాదయాత్రకు బయలుదేరారు. అయ్యప్ప స్వామి ఆలయంలో స్థానిక బిజెపి సీనియర్ నాయకుడు గోవింద్ రెడ్డి అయ్యప్ప స్వాములను కలసి క్షేమంగా వెళ్లిరావాలని కోరారు. పాదయాత్రకు బయలుదేరిన వారిలో సాయి కిరణ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ప్రేమ్ గౌడ్, సోనుసింగ్, యశ్వంత్, ప్రవీణ్, వంశీ ఉన్నారు.

## బి సి కులాలకు స్థానిక సంస్థ ల్లో బి సి రిజర్వేషన్ లు ఏ బి సి డి ఇ లుగా ఉప వర్గీకరణ చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కి వినతి




**సంగారెడ్డి అక్టోబర్,21(డైలీ రిపోర్ట్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జి ఒ నెంబర్ 18 ద్వారా చేపట్టే సమగ్ర కుల గణన లో బి సి కులాల కు స్థానిక సంస్థ లల్లో (పంచాయతీ, మున్సిపాలిటీలలో ) బి సి రిజర్వేషన్ లు ఎ బి సి డి ఇ లుగా ఉప వర్గీకరణ చెసి బి సి కులాలలోని రిజర్వేషన్ లు ఖరారు చేయాలని ఈ విదంగా చేస్తే (130) నూట ముప్పై కి పైగా ఉన్న బి సి కులాల్లో నిరధారణకు గురైన దాదాపు (120 )నూట ఇరవై కి పైగా కులాలకు స్థానిక సంస్థ ల్లో ప్రతి నిద్యం వహించే అవకాశం ఉంటుందని. విద్య ఉద్యోగలాకు ఇచ్చిన తరహాలోనే రాజకీయ ల్లో బి సి లాకు ఎ బి సి డి ఇ ఉప వర్గీకరణ చేసి ప్రతినిద్యం లేని కులాలకు సైతం రాజకీయ, ప్రజా ప్రతి నిధులు గా అవకాశం కల్పించాలని కోరుతూ తెలంగాణ బి సి ఫెడరేషన్ కులాల సమితి సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ వినతిపత్రం ఇచ్చిన బి సి ఫెడరేషన్ కులాల సమితి జిల్లా ఇంచార్జి కన్వీనర్ శ్రీధర్ మహేంద్ర నాయకులు అమిదిపురం మహేష్ కుమార్, సాయి కుమార్, వడ్ల వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## మూసీపై సీఎంది పూటకోమాట: హరీశ్‌రావు



హైదరాబాద్: మూ సీ నది ప్రక్షాళనపై ము ఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పూటకోమాట మాట్లాడుతున్నారని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు 'ఎ క్స్' వేదికగా విమర్శించారు. మూసీ పరీవాహక ప్రాంత అభివృద్ధి కోసం రూ. 1.50 లక్షల కోట్ల ప్రణాళికలు సిద్ధం చేసినట్లు జూలై 20న సీఎం ప్రకటించారని ఆయన గుర్తుచేశారు. అలాగే సెప్టెంబర్ 6న సీఎం విడుదల చేసిన 'తెలంగాణ గ్రోత్ స్టోరీ: దిరోడ్ టు వన్ ట్రిలియన్ డాలర్ ఎకాన మీ' అనే విజన్ డాక్యుమెంట్‌లోనూ ఇదే విష యాన్ని పొందుపరిచారని పేర్కొన్నారు. కానీ దీనిపై విపక్షాలు ప్రశ్నిస్తే తాను ఎన్నడూ రూ. 1.50 లక్షల కోట్ల ఖర్చవుతుందని చెప్పలేదంటూ సీఎం ఆవేశంతో ఊగిపోతున్నారని హరీశ ఎద్దేవా చేశారు. మూసీ పునరుజ్జీవం పేరిట ప్ర జాధనం లూటీ చేయాలనుకొనే ప్రభుత్వ కు ట్రను బట్టబయలు చేస్తామనిస్పష్టం చేశారు. గోషామహల్ స్టేడియంలో జరిగిన పోలీసు అమరుల సంస్మరణ కార్యక్రమానికి మాజీ ఐపీఎస్ అధికారి, తమ పార్టీ నేత ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌ను ఓవైపు ఆహ్వానించి మరోవైపు హౌస్ అరెస్ట్ చేయడాన్ని హరీశ్‌రావు ఖండించారు. కాగా, గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తప్పుడు ప్రకటన చేశారని.. ఆయన వ్యాఖ్యలు హాస్యాస్పదమని హరీశ్‌రావు ఓ ప్రకటనలో మండిపడ్డారు.

## ఫలితాలకు ముందే.. తుది విచారణ ముగించాలి

లన్యూఢిల్లీ: "ఇప్పటికే గ్రూప్%-%1 అభ్యర్థులు పరీక్షా కేంద్రాల్లోకి వెళ్లిపోయారు, మరికొందరు వెళ్తున్నారు. ఈ సమయంలో మేం స్టే ఎలా ఇస్తాం? స్టే ఇవ్వడం వలన గందరగోళానికి గురిచేసినట్టే అవుతుంది. ఈ సమయంలో మేం జోక్యం చేసుకోలేం" అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇప్పుడు వాయిదా అనేది అసాధారణ విషయమని పేర్కొంది. అయితే గ్రూప్%-%1 పరీక్షలకు సంబంధించి ఫలితాలు వెలువడకముందే తుది విచారణ ముగించాలని రాష్ట్ర హైకోర్టుకు సూచించింది. గ్రూప్-1ను వాయిదా వేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను తిరస్కరించింది.%గ్రూప్%-%1 పరీక్షలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన జీవో 29 వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందని.. పరీక్షలను వాయిదా వేసేలా ఆదేశించాలని కోరుతూ రాంబాబు అనే వ్యక్తి సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను అందరికీ వర్తింపజేయాలని, ఓపెన్ కేటగిరీలో మెరిట్‌తో అర్హత సాధించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులను రిజర్వేషన్ కేటగిరీగా పరిగణించడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామని అందులో పేర్కొన్నారు. దీనిపై సోమవారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, న్యాయమూర్తులు జేబీ పార్థీవాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారణ జరిపింది."వేలాది మంది విద్యార్థులు పరీక్షా కేంద్రాల్లో ఉన్నారు. ఈ సమయంలో పరీక్షలపై ఎలా స్టే ఇస్తాం" అని పిటిషనర్ తరఫు న్యాయవాది కపిల్ సిబల్‌ను ధర్మాసనం ప్రశ్నించింది.

# పోలీసు అమరవీరుల త్యాగాల చిరస్మరణీయం - జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఐఏఎస్

విధి నిర్వహణలో అసువులు బాసిన ప్రతి ఒక్క పోలీసు కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి – జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్.

ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె ప్రభాకర్ రావు.

విశిష్టాధితులుగా పాల్గొన్న ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, అనిల్ జాదవ్.

ఘనంగా పుష్పగుచ్ఛాలతో నివాళులర్పించిన అమరవీరుల కుటుంబ సభ్యులు,పోలీసు అధికారులు.

ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్ నందు నిర్వహించిన స్మృతి పరేడ్.





ఆదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో : శాంతి భద్రతల పరిరక్షణ మరియు దేశ సరిహద్దు రక్షణ కోసం విది నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సోమవారం జిల్లాలోని ఏఆర్ హెడ్ క్వార్టర్స్ లో గల అమరవీరుల స్తూపం వద్ద ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ అమరవీరుల స్తూపం నూతనంగా జిల్లాలో అమరులైన పోలీసుల ముఖ చిత్రాలతో ఏర్పాటు చేయడం తెలంగాణలోనే ప్రధమంగా ఉండటం విశేషం. స్తూపం వద్ద జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె ప్రభాకర్ రావు, కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ గౌష్ ఆలం, రెండవ బెటాలియన్ కమాండెంట్ నితికా పంత్, ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, అనిల్ జాదవ్ , ఇతర శాఖల ఉన్నతాధికారులు పోలీసు ఉన్నతాధికారులు ముఖ్యంగా అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి పుష్పగుచ్ఛాలతో స్తూపం వద్ద నివాళులర్పించడం జరిగింది. జిల్లా పోలీసు యంత్రాంగం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఫ్లాగ్ డే సందర్భంగా భారీ ఏర్పాట్ల మధ్య అమరవీరులను మనస్ఫూర్తిగా స్మరించుకోవడం జరిగింది. దేశవ్యాప్తంగా ఈ సంవత్సరం, దేశ రక్షణలో విధి నిర్వహణమే ముఖ్యంగా అసువులు బాసిన 214 మంది పోలీసు సిబ్బంది, అధికారుల పేర్లను అదనపు ఎస్పీ ఆపరేషన్ బి సురేందర్రావు చదువుతూ స్మరించుకోవడం జరిగింది. మొదటగా ఉన్నతాధికారులు అందరూ కలిసి స్తూపం వద్ద జ్యోతి వెలిగించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం సాయుధ పోలీసులు అమరవీరులకు సలామి శస్త్ర ద్వారా గౌరవ వందనాన్ని సమర్పించి, ఆయుధాలను తలకిందులుగా చేసి శోక్ శస్త్ర ద్వారా రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అమరవీరులను స్మరించుకుంటూ జిల్లా పోలీసు యంత్రాంగం అధికారులు కలిసి స్థానిక కలెక్టర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీని నిర్వహించడం జరిగింది. తదుపరి అమరవీరుల కుటుంబ సభ్యులతో మాట్లాడి ఎలాంటి సమస్యలనైనా పరిష్కరించే దిశగా జిల్లా పరిపాలన మరియు పోలీసు యంత్రాంగం పూర్తి సహాయ సహకారాలు అందిస్తాందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఐఏఎస్ మాట్లాడుతూ తమ కుటుంబ సభ్యులను సైతం లెక్కచేయకుండా విధి నిర్వహణలో ఒక పోలీసు వ్యవస్థనే ఇతరుల కోసం ప్రాణాలను సైతం అర్పిస్తుందని తెలియజేశారు. పోలీసులు నిస్వార్ధమైన సేవలను అందిస్తారని వారికి ప్రతి ఒక్కరూ సహకరిస్తూ నేర నియంత్రణలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. ప్రతి సంవత్సరం అమరవీరులను స్మరించుకుంటూ వారికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేయాలని వారి కుటుంబ సభ్యులను సమాజంలో ఉన్నత స్థానాలకు ఎదిగేలా కృషి చేయాలని తెలియజేశారు. జిల్లా అడ్మినిస్ట్రేషన్ తరఫున ఎలాంటి సహాయ సహకారాలైన అందిస్తామని హామీ ఇచ్చారు. విధి నిర్వహణలో పోలీసులు చేసిన త్యాగాలను నిరంతరం స్మరించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్ మాట్లాడుతూ అక్టోబర్ 21న ప్రతి సంవత్సరం జరుపుకునే అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) 65 సంవత్సరాల క్రితం ను లడక్ సమీపంలో భారత సరిహద్దుల్లో పహారకాస్తున్న మన పోలీసు సిబ్బందిపై చైనీయులు దాడి చేశారని, ఈ ప్రదేశాన్ని హాట్ స్ప్రింగ్ గా పేర్కొంటారని,1959 అక్టోబర్ 21న ఆ సమయంలో విది నిర్వహణలో వీరోచితంగా పోరాడి చేయనీయుల చేతులు అసువులు బాసిన పదిమంది సిఆర్పిఎఫ్ జవాన్ల వీరమరణం సందర్భంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న దేశవ్యాప్తంగా ఫ్లాగ్ డే దినోత్సవాన్ని అమరవీరుల ను స్మరించుకుంటూ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వారి సంస్మరణ ఆదిలాబాద్ జిల్లా నందు పది రోజులపాటు ప్రజా హిత కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా నార్త్ తెలంగాణ లోని ఆదిలాబాద్ జిల్లాలో పోలీసులు సంఘవిద్రోహశక్తులతో పోరాడి చిరస్మరణీయులైన విషయం గుర్తు చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నందు 50 మంది పోలీసు అధికారులు సిబ్బంది సంఘవిద్రోహశక్తులతో ప్రాణాలను కోల్పోయారని తెలిపారు ఈ సంవత్సరం నార్నూరు మండలంలో గ్రేహౌండ్స్ పోలీసు ఆడే ప్రవీణ్ ప్రాణాలను కోల్పోయిన విషయం తెలియజేశారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు సిబ్బంది యొక్క కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేస్తూ ఎలాంటి అవసరాలైన జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించాలని సూచించారు. అసువులు బాసిన పోలీసు ప్రతి ఒక్కరి స్ఫూర్తి బాటలో జిల్లా పోలీసు యంత్రాంగం కొనసాగుతుందని తెలియజేశారు. జిల్లాలోని అమరవీరులను, వారి త్యాగాలను స్మరించడానికి రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా జిల్లా హెడ్ క్వార్టర్స్ నందు వారి ముఖ చిత్రాలతో అమరవీరుల స్థూపాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు.విచ్చేసిన ముఖ్య అతిథులు, పోలీసు అధికారులు సిబ్బంది అందరూ కలిసి అమరవీరులను స్మరించుకుంటూ భారీ ఎత్తున ర్యాలీని నిర్వహించి నివాళు లర్పించడం జరిగింది. ఈ ర్యాలీ పోలీస్ హెడ్ క్వార్టర్స్ నుండి ప్రారంభమై కలెక్టర్ చౌరస్తానందు ముగిసింది. ఈ ర్యాలీని జిల్లా ప్రధాన న్యాయమూర్తి,జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, రెండవ బెటాలియన్ కమాండెంట్, ఎమ్మెల్యేలు అధికారులు కలిసి ప్రారంభించి, పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమరవీరుల కుటుంబ సభ్యులతో పాటు అదనపు ఎస్పి ఆపరేషన్ బి సురేందర్ రావు,డీఎస్పీలు ఎల్ జీవన్ రెడ్డి, పోతారం శ్రీనివాస్, సిహెచ్ నాగేందర్, డి సురేందర్ రెడ్డి, ఇతర శాఖల ఉన్నతాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సింగూర్ జలాలు జిల్లా ప్రజల హక్కు...సాగు త్రాగుకు ఇవ్వాల్సిందే

పారిశ్రామిక జిల్లాగా పేరొందినా స్థానికులకు ఉపాధి.. ఉద్యోగ అవకాశాలు లేకపోవడం సిగ్గుచేటు

కార్మికులకు శ్రమదోపిడి తప్పా కనీస వేతనాలు, రక్షణ కరువే .. జిల్లాలో కాలుష్యాన్ని అరికట్టాలి

రాజధానికి కూతవేటు దూరంలో ఉన్న జిల్లాకు మెట్రో సదుపాయం లేదు

సిపిఎం నూతన జిల్లా కార్యదర్శిగా గొల్లపల్లి జయరాజుతో పాటు కమిటీ ఎన్నిక

జహీరాబాద్ పట్టణంలో రెండ్రోజుల పాటు జయప్రదంగా ముగిసిన సిపిఎం మహాభలు...18 రకాల తీర్మానాలు

విలేకర్ల సమావేశంలో వెల్లడించిన సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు




**సంగారెడ్డి బ్యూరో అక్టోబర్ 21(డైలీ రిపోర్ట్)** సింగూర్ జలాలు జిల్లా ప్రజల హక్కు...సాగు త్రాగుకు ఇవ్వాల్సిందే, పారిశ్రామిక జిల్లాగా పేరొందినా స్థానికులకు ఉపాధి.. ఉద్యోగ అవకాశాలు లేకపోవడం సిగ్గుచేటని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. జహీరాబాద్ పట్టణంలో అక్టోబర్ 19,20 తేదీల్లో సిపిఎం జిల్లా 3వ మహాసభలు జయప్రదంగా ముగిశాయని తెలిపారు. మహాసభల్లో 18 రకాల తీర్మానాలు మహాసభల్లో చేశామని తెలిపారు. నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈరోజు స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి జయరాజు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కార్మికులు శ్రమదోపిడికి తప్పా కనీస వేతనాలు చెల్లించడం లేదన్నారు. వీరికి ఎలాంటి రక్షణ కల్పించకుండా యాజమాన్యాలు పని చేయిస్తున్నాయన్నారు. జిల్లాలో కాలుష్యాన్ని అరికట్టాలని, కాలుష్యకారక పరిశ్రమలకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతి ఇవ్వరాదని డిమాండ్ చేశారు. సంగారెడ్డి రాజధానికి కూతవేటు దూరంలో ఉన్న జిల్లాకు మెట్రో సదుపాయం లేదన్నారు. గతంలో సిపిఎం ఆధ్వర్యంలో మెట్రో రైల్ సాధన కోసం పాదయాత్రలు, వివిధ రకాల ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. సంగారెడ్డి నుండి హైదరాబాదుకు నిత్యం ప్రజలు, విద్యార్థులు, వ్యాపారస్తులు వేలాదిగా ప్రయాణం చేస్తున్నారని ప్రభుత్వం తక్షణమే సంగారెడ్డి వరకు మెట్రో సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ప్రభుత్వం వివిధ రకాల అభివృద్ధి పేర్లతో పేదల భూములు గుంజుకోవాలని చూస్తుందన్నారు. ధరణిలో పేరుకుపోయిన సమస్యల పరిష్కారం కోసం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సరికాదన్నారు. అనేక చోట్ల చెరువులు, కుంటలు అన్యాకరతమవుతున్నాయని వీటిపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. రానున్న కాలంలో ప్రజా సమస్యలపై మరింత ఉధృతంగా పోరాటాలు నిర్వహిస్తామని ఈ పోరాటంలో ప్రజలు పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్, జి.సాయిలు, జిల్లా కమిటీ సభ్యులు పి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# నేషనల్ హెల్త్ ప్రోగ్రామ్స్ పైన సమీక్షా సమావేశం

## జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి. మురళీధర్

**మహబూబాబాద్/కొత్తగూడ,అక్టోబర్ 21(డైలీ రిపోర్ట్):** సోమవారం ఐడిఓసి లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ జి. మురళీధర్ మహబూబాబాద్ డివిజన్ పరిధిలోని వైద్యాధికారులకు, పల్లె దావఖాన వైద్యాధికారులకు, ఎం.ఎల్. హెచ్ పి లకు జాతీయ కార్యక్రమాల పైన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణ కార్యక్రమం అమలులో జిల్లా వెనుక బడి వుందని కార్యక్రమ అమలులో అలసత్వం వహించిన సిబ్బంది పైన కఠిన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు.జిల్లాలో గర్భిణీ స్త్రీల నమోదు 12 వారాలలో నమోదు చేయాలని, మొదటి రెండు పరీక్షలు వైద్యాధికారిచే, మూడు నాలుగు చెకప్ లు జిల్లాలోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కి పంపించాలని, గర్భిణీ స్త్రీలను పంపడానికి 102 వాహనంలో తీసుకువెళ్లాలని, తెలిపారు. సాధారణ ప్రసవాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేయాలని, సిజేరియన్ ప్రసవాలను తగ్గించాలని, సాధారణ ప్రసవం వల్ల కలిగే ఉపయోగాలను ప్రజలలో అవగాహన కల్పించాలని అన్నారు.ప్రపంచ అయోడిన్ లోపం రుగ్మతల నివారణ దినోత్చవం సందర్భంగా రానున్న వారం రోజులు ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పల్లె దవాఖానలలో అయోడిన్ తో కూడిన ఉప్పును ఉపయోగించేలా ప్రజలలో అవగాహన సదస్సులు నిర్వహించాలని,ఆరోగ్య సిబ్బంది అయోడిన్ టెస్ట్ కిట్స్ ద్వారా దుకాణాలు మరియు గృహ సందర్శన సమయంలో వారు వాడుతున్న ఉప్పును పరీక్షించడం చేయాలన్నారు. విలేజ్ హెల్త్ శానిటేషన్ కమిటీలలో, విలేజ్ హెల్త్ న్యూట్రిషన్ డే లలో అయోడైజ్డ్ ఉప్పు గురించి అవగాహన కల్పించాలని అన్నారు. అసంక్రమిత వ్యాధులైన బీపీ, షుగర్,క్యాన్సర్లను 30 సంవత్సరాల పైబడిన వారందరినీ స్క్రీనింగ్ చేయాలని, వ్యాధులను ముందస్తుగా గుర్తించి చికిత్స అందించాలని కోరారు. క్షయ వ్యాధిని సమీక్షిస్తూ రెండు వారాల నుంచి దగ్గు ఉన్నచో సమీపంలోని ఆరోగ్య కేంద్రంలో తెమడ పరీక్ష చేయించుకోవాలని, ముందస్తుగా గుర్తిస్తే వ్యాధి తీవ్రత తగ్గుతుందని, ఆరోగ్య కార్యకర్తలకు అవగాహన కల్పించాలని అన్నారు. కీటక జనత వ్యాధులైన మలేరియా, చికెన్ గునియా, డెంగు ఫైలేరియా, దోమల వల్ల వ్యాపిస్తాయని వాటిని అరికట్టడానికి ఫ్రైడే డ్రై డే నిర్వహించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమములో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రమీల, డాక్టర్ సారంగం, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ సుధీర్ రెడ్డి, డిప్యూటీ డెమో కె ప్రసాద్, కె.వి.రాజు, గీత, పురుషోత్తం, శారద హెల్త్ ఎడ్యుకేటర్లు, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, డిపిఓ రుక్మొద్దీన్, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, రాజకుమార్ డిడిఎం పాల్గొన్నారు.

# నారాయణ కాలేజ్ యాజమాన్యం వేధింపుల వల్లే విద్యార్థిని మృతి

విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న కార్పొరేట్ విద్యా సంస్థలపై కఠినమైన చర్యలు తీసుకోవాలి

విద్యార్థిని కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలి

కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ డిమాండ్



**సంగారెడ్డి అక్టోబర్ 21(డైలీ రిపోర్ట్):** హైదరాబాద్ బాచుపల్లి లోని నారాయణ కాలేజ్ హాస్టల్ లో సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం నాగిరెడ్డిపల్లి చెందిన ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న విద్యార్థిని మృతిపై విచారణ జరిపి కాలేజ్ యాజమాన్యంపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ ఒక పత్రికా ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దసరా సెలవుల తర్వాత నిన్న తల్లిదండ్రులు కాలేజ్ హాస్టల్ లో వదిలి వెళ్ళి తిరిగి ఇంటికి చేరుకునేసరికి మీ పాప స్పృహ కోల్పోయిందని సిబ్బంది తెలపడం తల్లిదండ్రులు కాలేజ్ చేరుకునేసరికి మృతి చెందిందని చెప్పడం చూస్తే యాజమాన్యం వేధింపులతోనే విద్యార్థిని చనిపోయినట్లు కనిపిస్తోంది అన్నారు కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థులు అసలు రాస్తున్న విద్యాసంస్థల యాజమాన్యాలకు ప్రభుత్వాలకు కనువిప్పు కావడం లేదని అన్నారు ఇంకా ఎంతమంది విద్యార్థులు బలి కావాలనుకుంటున్నారని ప్రశ్నించారు విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ మృతిపై విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని విద్యార్థి కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

Printed And Published By Bakka Ravinder,on Behalf of Daily Report Publications And broadcasting News, Sangareddy Municipality, Ganesh Nagar HNo 3-11/ Sangareddy District Telangana state , Editor. B. shirisha print code TELTEL.2019/082422 , Cell 8501919707